
అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ చేత



# మనల్ని నడిపించుటకు ప్రవక్తలు

కొన్ని సంవత్సరాల క్రితం సాల్ట్ లేక్ దేవాలయపు గదిలో వారానికి ఒకసారి ప్రథమ అధ్యక్షత్వము మరియు పన్నెండు మంది అపొస్తులుల కోరము కలుసుకొనేచోట నేను కూర్చొనియున్నాను. ప్రథమ అధ్యక్షత్వమునకు ఎదురుగా ఉన్న గోడ వైపు నేను తేరిచూసాను మరియు సంఘ అధ్యక్షులలో ప్రతిఒక్కరి యొక్క చిత్రములను నేను చూసాను.

ప్రవక్త జోసఫ్ స్మిత్ నుండి అధ్యక్షులు గార్డన్ బి. హింక్లీ వరకు—నా పూర్వీకుల వైపు నేను తేరి చూసినప్పుడు "ప్రతి ఒక్కరి నడిపింపు కొరకు నేనెంత కృతజ్ఞత కలిగియున్నాను?"అని నేననుకున్నాను.

ఈ గొప్ప వ్యక్తులు ఎన్నడూ సందేహించలేదు ఎన్నడూ తొట్రిల్లలేదు మరియు ఎన్నడూ విఫలముకాలేదు. వీరు దేవుని యొక్క మనుష్యులు. నేను ఎరిగిన మరియు ప్రేమించిన ఆధునిక దిన ప్రవక్తలను గూర్చి నేను ఆలోచించినప్పుడు వారి జీవితాలను వారి లక్షణాలను మరియు వారి ప్రేరేపించబడిన బోధనలను నేను గుర్తు చేసుకున్నాను.

నేను పుట్టినప్పుడు అధ్యక్షులు హీబర్ జె. గ్రాంట్ సంఘ అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన జీవితము మరియు బోధనలను నేను ధ్యానించినప్పుడు, అధ్యక్షులు గ్రాంట్ ఎల్లప్పుడు ఒక లక్షణాన్ని రుజువుచేసారు అది పట్టుదల మంచివి మరియు ఘనమైన విషయాలందు పట్టుదల.

సాల్ట్ లేక్ సిటీలో నా వార్డు యొక్క బిషప్పుగా నేను సేవ చేసిన సమయములో అధ్యక్షులు జార్జ్ అల్బర్ట్ స్మిత్ సంఘ అధ్యక్షునిగా ఉన్నారు. ప్రభువు మరియు అపవాది మధ్య తీవ్రమైన యుద్ధము జరుగుచున్నదని ఆయన గమనించారు. "మీరు ప్రభువువైపు వరుసలో నిలబడిన యెడలమీరు ఆయన ప్రభావము క్రింద ఉంటారు మరియు తప్పు చేయుటకు ఏ కోరికను కలిగియుండరు"1 అని ఆయన బోధించారు.

1963 లో అధ్యక్షులు డేవిడ్ ఓ మెఖే చేత నేను పన్నెండుమంది అపొస్తులుల కోరము యొక్క సభ్యునిగా సేవ చేయుటకు పిలవబడ్డాను. ఆయన తన జీవితమును జీవించిన విధానముచేత ఇతరుల కొరకు ఆలోచనను ఆయన బోధించారు. "నిజమైన క్రైస్తవత్వము క్రియతో కూడిన ప్రేమ."2

అధ్యక్షులు జోసఫ్ ఫీల్డింగ్ స్మిత్ సంఘము యొక్క మిక్కిలి నిపుణులైన రచయితలలో ఒకరు. సువార్త పాండిత్యమును తన జీవితంలో మార్గదర్శక నియమముగా కలిగియున్నారు. ఆయన లేఖనాలను నిరంతరము అధ్యయనం చేసారు మరియు వాటి పేజీలలో కనుగొనబడిన బోధనలు మరియు సిద్ధాంతములను బాగా తెలిసిన నేను ఎప్పటికీ ఎరిగిన వ్యక్తి.

అధ్యక్షులు హెరాల్డ్ బి. లీ నేను బాలునిగా ఉన్నప్పుడు మా స్టేకు అధ్యక్షునిగా సేవ చేసారు. ఆయన యొక్క ప్రియమైన వ్యాఖ్యానము "పరిశుద్ధ స్థలములలో నిలిచియుండుడి మరియు కదలకుడి "3 పరిశుద్ధాత్మ యొక్క గుసగుసలకు యోగ్యత కలిగియుండి మరియు ప్రతిస్పందించమని ఆయన పరిశుద్ధులను ప్రోత్సహించారు.

అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ యొక్క జీవితంలో నడిపించే సూత్రము సమర్పణ అని నేను నమ్ముచున్నాను. ఆయన సంపూర్ణముగా స్పష్టముగా ప్రభువుకు సమర్పించుకున్నారు. ఆయన సువార్తను జీవించుటకు కూడా సమర్పించుకున్నారు.

అధ్యక్షులు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ సంఘ అధ్యక్షులైనప్పుడు ప్రథమ అధ్యక్షత్వములో తన రెండవ సలహాదారునిగా సేవ చేయుటకు ఆయన నన్ను పిలిచారు. ఆయనను నడిపించే సూత్రము ప్రేమ అది రక్షకునిచే చెప్పబడినది. ఆయన ప్రియమైన వ్యాఖ్యానములో మూర్తీభవించబడినది: "కాబట్టి మీరు ఏవిధమైన మనుష్యులైయుండవలెను? నేను ఉన్నట్టుగానే కూడ అని నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నాను."

అధ్యక్షులు హావార్డ్ డబ్ల్యు. హంటర్ ఎల్లప్పుడు ఇతరులలో మంచిని చూసిన ఒకరు. ఎల్లప్పుడు ఆయన మర్యాదగా ఉన్నారు. ఆయన ఎల్లప్పుడు వినయముగా ఉన్నారు ఆయన రెండవ సలహాదారునిగా సేవ చేసే విశేషావకాశము నాకు కలిగింది.

అధ్యక్షులు గార్డన్ బి. హింక్లీ మన శాయశక్తులా చేయమని మనకు బోధించారు. ఆయన రక్షకుడు ఆయన మిషను గురించి శక్తివంతమైన సాక్ష్యమును పంచుకున్నారు. ఆయన ప్రేమతో మనకు బోధించారు ఆయన మొదటి సలహాదారునిగా సేవ చేయుట నాకు గౌరవము మరియు దీవెన.

రక్షకుడు మనల్ని ప్రేమిస్తున్నారు కనుక ఆయన ప్రవక్తలను పంపారు. ఈ అక్టోబరు సర్వసభ్య సమావేశములో సంఘము యొక్క ప్రధాన అధికారులు మరలా ఆయన వాక్యమును పంచుకునే విశేషావకాశమును కలిగియుంటారు. ఈ బాధ్యతను మనము గొప్ప గంభీరత మరియు వినయముతో సమీపిద్దాము.

యేసు క్రీస్తు యొక్క సంఘము భూమిపైన పునఃస్థాపించబడినందుకు మరియు బయల్పాటు యొక్క బండపై సంఘము స్థాపించబడినందుకు మనము దీవించబడ్డాము. నిరంతర బయల్పాటు యేసు క్రీస్తు యొక్క సువార్తలో ముఖ్యమైన అంశము లేక ప్రభావము.

సర్వసభ్య సమావేశమందు సమృద్ధిగా వచ్చు వ్యక్తిగత బయల్పాటును పొందుటకు మనము సిద్ధపడియుందుము గాక. జీవిస్తున్న ప్రవక్తలు మరియు అపొస్తులులను ఆమోదించుటలో మన చేతులను పైకెత్తినప్పుడు మన హృదయాలు లోతైన తీర్మానముతో నింపబడును గాక. వారి సందేశాలను మనము విన్నప్పుడు

మనము జ్ఞానోదయాన్ని పొంది పైకెత్తబడి ఓదార్చబడి మరియు బలపరచబడెదము గాక. ప్రభువైన యేసు క్రీస్తు—ఆయన సువార్త ఆయన కార్యమునకు ఆయన ఆజ్ఞలను పాటించుటకు ఆయన చిత్తమును వహించుటకు మనల్ని మనం తిరిగి ఒడంబడిక చేసుకుందాము.

### వివరణలు


1. *Teachings of Presidents of the Church: George Albert Smith* (2011), 191.
2. *Teachings of Presidents of the Church: David O. McKay* (2003), 181.
3. సిద్ధాంతము మరియు నిబంధనలు 87:8.
4. 3 నీఫై 27:27.


---

### ఈ సందేశము నుండి బోధన

ఆయనకు ముందున్న ప్రవక్తల నుండి తాను నేర్చుకున్న శక్తివంతమైన పాఠములను అధ్యక్షులు మాన్సన్ పంచుకొనుచున్నారు. రక్షకుడు మనల్ని ప్రేమిస్తున్నాడు కనుక ఆయన ప్రవక్తలను పంపునని కూడా ఆయన మనకు గుర్తుచేస్తున్నారు. మీరు బోధించు వారికి పరిచర్య చేయుటలో ప్రవక్తలు మరియు అపొస్తలులు ఏవిధంగా మన కొరకు దేవుని ప్రేమ యొక్క సూచనలో చర్చించుము. గత అధ్యక్షులు మాన్సన్ యొక్క సర్వ సభ్య సమావేశ ప్రసంగాలలో ఒకదాని నుండి ఉపదేశమును పంచుకొనుటకు ఆలోచించుము. మీరు బోధించువారిని ప్రత్యేకంగా ప్రేరేపించిన మరియు రక్షకుని యొక్క ప్రేమను వారు అనుభూతిచెందుటకు సహాయపడిన ప్రసంగాలను సమీక్షించటం ద్వారా సర్వసభ్య సమావేశము కొరకు సిద్ధపడమని మీరు బోధించువారిని ఆహ్వానించుము.

## యువత

### ఓ దేవా, ఒక ప్రవక్త కొరకు మీకు ధన్యవాదాలు

అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ మిమ్మల్ని ఎలా ప్రభావితం చేసారు ఆయన గురించి మీరు దేనిని ఎక్కువగా జ్ఞాపకం చేసుకుంటారు? అధ్యక్షులు మాన్సన్ మరియు ఈ సందేశములో ఆయన వివరించినట్లుగా ఆయన జ్ఞాపకంముంచుకున్న ప్రతీ ప్రవక్త యొక్క ప్రభావమును ఆయన జీవితం గురించి మీ దినచర్య పుస్తకంలో వ్రాయటానికి ఆలోచించుము.

ఆయన నుండి ఒక ప్రియమైన వ్యాఖ్యానమును ఎంపిక చేయుటకు కూడా మీరు కోరవచ్చును మరియు మీరు తరచుగా చూడగల చోట పాఠశాల బైండరులో లేక మీ గదిలో ఒక వివరణగా వ్రాయుము. మీరు దానినుండి ఒక చిత్ర వ్యాఖ్యానమును చేయవచ్చు మరియు మీ ఫోను నేపథ్యముగా చేయుము! మీరు వ్యాఖ్యానము చూసిన ప్రతీసారీ జీవిస్తున్న ప్రవక్త యొక్క ప్రభావము గురించి మీరు ధ్యానించవచ్చు మరియు ఈరోజు ఆయన మనల్ని ప్రేమించి మరియు నడిపించుటకు ఇక్కడున్నారు.

"We Thank Thee, O God, for a Prophet" వద్ద సంగీతమును మీరు డౌనులోడు చేయగలరు. lds.org/go/9176.

## పిల్లలు

### ప్రవక్తలు మనల్ని క్రీస్తు వద్దకు నడిపిస్తారు

రక్షకుడు మనల్ని ప్రేమిస్తున్నాడు కనుక మనకు ప్రవక్తలనిచ్చారు. ప్రవక్తలను అనుసరించుట మంచిని ఎన్నుకొనుటకు మనకు సహాయపడును. ప్రవక్తను అనుసరించుటకు మీరు చేయగల రెండు విషయాలేవి?

© 2017 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/16. అనువాద ఆమోదము: 97929 421 యొక్క అనువాదము

# ఏక హృదయము

ప్రార్థనాపూర్వకంగా ఈ విషయములను చదివి, దేనిని పంచుకోవాలో తెలుసుకొనుటకు ప్రేరేపణ కొరకు వెదకండి. ఉపశమన సమాజము యొక్క ఉద్దేశమును గ్రహించుట నిత్యజీవము యొక్క దీవెనల కొరకు దేవుని యొక్క కుమార్తెలను ఎలా  సిద్ధపరచును?

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

"మరియు ప్రభువు తన జనులను సీయోను అని పిలిచెను, ఎందుకనగా, వారు ఏక హృదయము, ఏక మనస్సు కలిగియుండిరి, మరియు నీతియందు నివసించిరి, మరియు వారి మధ్య పేదవారు లేరు" (మోషే 7:18). మనము ఏవిధంగా ఏకము కాగలము?

పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ ఎమ్. రస్సెల్ బాల్లార్డ్ చెప్పారు: : ప్రాయశ్చిత్తమునకు ఆంగ్ల పదమైన  ఎటోన్మెంట్ (ఎట్-వన్-మెంట్) ఆంగ్ల పదములో ప్రధానమైనది. ఎట్-వన్-మెంట్ కు మధ్య నున్న వన్ అను పదమునకు ఏకము అని అర్థము. సమస్త మానవాళి దీనిని గ్రహించిన యెడల వయస్సు, జాతి, లింగము, మతము, లేక సామాజిక లేక ఆర్థిక తో సంబంధం లేకుండా అందరి పట్లా శ్రద్ధ కలిగి యుందుము. మనము రక్షకుని అనుకరించుటకు ప్రయాసపడతాము మరియు ఎన్నడూ ఇతరులతో నిర్దయగా, ఉదాసీనంగా, అగౌరవంగా, లేక ఇతరులతో కఠినముగా ఉండము."[1]

ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులు అధ్యక్షులు హెన్రీ బి ఐరింగ్ ఇలా బోధించారు: "జనులు ఆత్మను వారితో కలిగియున్నప్పుడు వారు సామరస్యముగా ఉంటారు. దేవుని యొక్క ఆత్మ ఎన్నడూ వివాదమును కలిగించదు 3నీఫై11:29 చూడుము ఇతరులతో వ్యక్తిగత శాంతి మరియు ఐక్యతకు నడిపించును"

ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షత్వములో మొదటి సలహాదారిణిగా సేవ చేసిన కేరోల్ ఎమ్. స్టీఫెన్స్, కుటుంబమును గూర్చి మాట్లాడుతూ ఇలా చెప్పారు: "నేను విడనాడబడుట వలన కలిగే బాధ మరియు అభద్రత లేక ఒంటరి తల్లిగా ఉండాల్సిన బాధ్యతను విడాకుల చేత జీవించాల్సిన అవసరము నాకెన్నడూ రాలేదు. ఒక బిడ్డ యొక్క మరణము, వంధ్యత్వము, లేక స్వలింగ ఆకర్షణ వంటివి నేను అనుభవించలేదు. నేను దూషణ, దీర్ఘకాల వ్యాధి, లేక వ్యసనము భరించాల్సినవసరం లేదు. ఇవి నాకు గొప్ప అవకాశాలు కావు."

". . . కాని నా వ్యక్తిగత పరీక్షలు మరియు శ్రమల ద్వారా . . . అర్థము చేసుకునే ఒకరితో బాగా పరిచయమును పొందాను. . . మరియు అదనముగా, నేను చెప్పిన మర్త్య పరీక్షలన్నీ, ఒక కూతురు, తల్లి, మామ్మ, సహోదరి, అత్త, పిన్ని, మరియు స్నేహితురాలి కళ్ళ ద్వారా నేను అనుభవించాను.

"మన స్వంత సవాళ్ళ నుండి నేర్చుకొనుట మాత్రమే కాక, దేవుని కుటుంబములోని ఇతర సభ్యులకు వారి ప్రయాసలందు మనము సహాయపడి, సహానుభూతి మరియు కనికరమునందు ఏకమగుట దేవుని యొక్క నిబంధన పాటించు సహోదరీలుగా మనకు సదవకాశము."[3]

## అదనపు లేఖనాలు మరియు సమాచారము

యోహాను 17:20--23; ఎఫెసీయులకు 4:15; మోషైయ 18:21--22; 4 నీఫై 1:15

## వివరణలు


1. M. Russell Ballard, "The Atonement and the Value of One Soul *Liahona,* మే 2004, 86
2. Henry B. Eyring, "That We May Be One," *Ensign,* మే 1998, 67.
3. Carole M. Stephens, "The Family Is of God," *Liahona,* మే 2015, 11-12.


### దీనిని ఆలోచించుము

ఒకరినొకరితో ఐక్యమత్యముగా ఉండుట దేవునితో ఒకటి అగుటకు మనకు ఎలా సహాయపడును?

© 2017 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/16. అనువాద ఆమోదము: 97929 421 యొక్క అనువాదము